క్లుప్తంగా

ఉద్యోగ భద్రత కల్పించాలి

బోథ్: పంచాయతీరాజ్ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి పేస్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కంప్యూటర్ ఆపరేటర్లు ఆదివారం ఎంపీపీ తుల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గత 13 ఏళ్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా

తాంసి: రానున్న ఎన్నికల్లో ఆదరిస్తే బోథ్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ కోరారు. ఆదివారం తాంసి మండలంలోని పలు గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి కలిసి పర్యటించారు. కప్పర్ల, పాలోది, జామిడి గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద పూజలు చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్‌లు సదానంద్, కేశవ్ రెడ్డి, శంకర్, ఎంపీటీసీ అశోక్, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, అరుణ్, కృష్ణ, రజనీకాంత్ రెడ్డి, గంద్రత్ అశోక్, నారాయణ, నితిన్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

ఆదిలాబాద్‌టౌన్: నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యంతో మరోసారి నిరుద్యోగుల బతుకులు రోడ్డున పడ్డాయన్నారు. ప్రభుత్వానికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదన్నారు. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత సరైన సమయం ఇవ్వకుండా పరీక్ష తేదీలు ప్రకటించడం, సిలబస్‌ను పెంచడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను బాధ్యత నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: గిరిజనుల ఆర్థికంగా అభివృద్ధికి ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో భాస్కర్ అన్నారు. యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని లక్కారంలోని రాంజీగోండు భవన్‌లో నిర్వహించిన ఐటీడీఏ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఐటీడీఏ ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో ధాన్‌ఫౌండేషన్ చైర్మన్ కుంర విఠల్, యాక్షన్ ఏయిడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు తిరుపతి, నరేశ్, కేశవ్, లక్ష్మణ్, హుసేన్‌రావు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవి లక్ష్యాన్ని చేరుకోవాలి

ఇంద్రవెల్లి: పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇంద్రవెల్లి పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఫిజికల్ అకాడమి, హెల్ప్ వీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఎస్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్ ఉద్యోగం సాధించిన అంజలి, సరస్వతిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోస్ట్‌మెట్రిక్ ఎస్‌వో యశోద, ముత్నూర్ ఉప సర్పంచ్ కేంద్రే బాలాజీ, హెల్ప్‌వీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాంబ్లే అతిష్‌కుమార్, ఫిజికల్ అకాడమి వ్యవస్థాపకులు జైసింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు



మాట్లాడుతున్న సాజిద్‌ఖాన్

కైలాస్‌నగర్: ఏఐసీసీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డులను నియోజకవర్గంలోని ఇంటింటికీ తీసుకువెళ్తామని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. నాయకులు, కార్యకర్తలతో ఆదివారం మాజీ మంత్రి సీఆర్‌ఆర్ నివాసంలో సమావేశం నిర్వహించారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన రోజు నుంచే హామీలను అమలు చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

'క్షమాపణ చెప్పాలి'

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్– 1 అభ్యర్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పరీక్ష ఆశలు పెట్టుకుని కోచింగ్ తీసుకున్న అభ్యర్థుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం అభ్యర్థులకు రూ.5 లక్షల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో వేణుగోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం



ఇచ్చోడ: గణేష్ మండపం వద్ద భక్తులు



ఇంద్రవెల్లి: అంజీలో పూజలు చేస్తున్న మహిళలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని బజార్‌గల్లి, రాంనగర్‌తో పాటు అంజీ, హీరాపూర్, కేస్లాపూర్ గ్రామాల్లో గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. యువకులు చేసిన సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. అనంతరం చెరువులు, వాగుల్లో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేశారు.

ముగ్గుల పోటీలు..

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం గణేశ్ మండలి1 వద్ద ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇచ్చోడ సర్పంచ్ చౌహాన్ సునీత, గోల్డెన్ లీఫ్ ప్రిన్సిపాల్ రాథోడ్ మౌనిక, టీచర్ అశ్వినిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముగ్గులను పరిశీలించారు. గెలుపొందిన వారికి 9వ రోజు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు కొల్లూరి సంతోష్, అన్నెల లక్ష్మణ్, మరాఠీ సంతోష్ కుమార్, జల్లి దుర్గయ్య, కొత్తూరు లక్ష్మణ్, దుబాక చందు, మచ్చ వెంకటేశ్ పాల్గొన్నారు.

నార్నూర్: మండలంలోని తాడిహత్నూర్ ఎస్సీ కాలనీ, రాజులగూడ, మాన్కాపూర్ ఎస్సీగూడ, నార్నూర్, ఇందిరానగర్, మహాగావ్ గ్రామాలతో పాటు గాదిగూడ మండలంలోని పలు గ్రామాల్లో గణేశ్ నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో సంప్రదాయ ఆటపాటలు ఆకట్టుకున్నాయి. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు..

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణ కేంద్రంలో మున్నూరుకాపు సంఘం గణేశ్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు డివిజన్ అధ్యక్షుడు బొడ్డుకిరణ్, ఇందూరి రమేశ్, ధరణి రాజేశ్, సాయికృష్ణ, రాజేశ్వర్ గురుజీ, నరేశ్, సాయికుమార్, జగన్, సందీప్, నవీన్, సత్యం, దేవిదాస్, తిరుపతి పాల్గొన్నారు.

ఆడిపాడిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌టౌన్: గణేష్ నిమజ్జన వేడుకల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ఆడిపాడారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే జోగు రామన్న ప్రత్యేక పూజలు చేసి, గుస్సాడీ కళాకారులతో నృత్యం చేశారు. ఢోలు వాయించి సందడిగా గడిపారు. బీఆర్‌ఎస్ నాయకులు విజ్జగిరి నారాయణ, బండారి సతీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



గుస్సాడీ వేషధారణలో ఎమ్మెల్యే జోగు రామన్న

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



ఇంటి నెంబర్లతో కూడిన పత్రాలు అందజేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సాత్నాల బస్టాండ్ వద్ద గల చమన్‌వాలే బాబా దర్గాలో అభివృద్ధి పనులకు ఆదివారం భూమి పూజ చేశారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను, కార్యక్రమాలను చేపడుతుందన్నారు. వక్ఫ్ బోర్డు, ఉర్దూ బోర్డు నుంచి మంజూరైన రూ.17 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, అన్వార్, సాజిద్, దర్గా కమిటీ అధ్యక్షుడు గయాసొద్దీన్ పాల్గొన్నారు.

బంగారుగూడ వాసుల కలను నెరవేర్చాం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ కాలనీవాసుల ఏళ్లనాటి కలను నెరవేర్చామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. కాలనీలోని 1485 ఇళ్లకు మున్సిపల్ అధికారులు ఇంటి నంబర్లు కేటాయించారు. ఆదివారం బంగారుగూడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటి యజమానులకు వాటి పత్రాలు అందజేశారు. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సైతం ప్రజా సంక్షేమానికి విస్మరించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కమిషనర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

ఆదిలాబాద్‌టౌన్: యువత స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆడిటోరియంలో కిరాణ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జోగు రామన్న హాజరై మాట్లాడారు. అత్యవసర సమయంలో రక్తం అందక అనేక మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, గణేష్, రాజేందర్, దాదా సాహెబ్ పాల్గొన్నారు.

స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో..

స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో రిమ్స్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు సురేశ్, రఫీ, సాయి గౌడ్, కిరణ్, విశాల్, రామకృష్ణ, రాహుల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



బతుకమ్మతో అంగన్‌వాడీలు

తాంసి: తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 14 రోజులకు చేరింది. కాగా.. భీంపూర్ మండల కేంద్రంలో ఉద్యోగులు ఆదివారం వినూత్న నిరసన చేపట్టారు. బతుకమ్మలను బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, అంగన్‌వాడీలు మీరాబాయి, సుజాత, గంగమ్మ, దేవత, లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలపై మంత్రి స్పందించాలి

ఇంద్రవెల్లి: అంగన్‌వాడీ సమస్యలపై మంత్రి రాథోడ్ సత్యవతి స్పందించాలని అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు సుభద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్‌వాడీల సమ్మె 14వ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి, రూ. 26 వేల వేతనం ఇవ్వాలన్నారు. ఇన్ని రోజులు సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆత్రం నాగుబాయి, పెంటుబాయి, కుశవర్త, సులోచన, అనుసూయ, నందబాయి, అనిత, కమలబాయి పాల్గొన్నారు.

'గుండా రాజకీయాలు మానుకోవాలి'

ఇంద్రవెల్లి: మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ గుండా రాజకీయాలు మానుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కనక తుకారం, రాథోడ్ పర్సురాం నాయక్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. బీజేపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా మద్యం మత్తులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ కారుపై దాడి చేయడం సరికాదన్నారు. తమ నాయకులపై దాడి చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో ఏమాయికుంట సర్పంచ్ జాదవ్ లఖన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆరెల్లి రాందాస్, బీఆర్‌ఎస్ నాయకులు జాదవ్ ప్రకాష్, రాథోడ్ రోహిదాస్ పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతకు నిదర్శనం

ఆదిలాబాద్: వినాయక చవితి ఉత్సవాలు హిందువుల ఐక్యతకు నిదర్శనమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాలగంగాధర్ తిలక్ హిందూ జాతిని ఐక్యం చేసేందుకు వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి, కృష్ణ, గొర్ల రాము, శివ, భూమారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బీఆర్‌ఎస్‌లో చేరిక

బోథ్: బజార్‌హత్నూర్ మండలంలోని చింతల్‌సాంగ్వి గ్రామానికి చెందిన పలువురు ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చింతల్‌సాంగ్వి మాజీ సర్పంచ్ కొడప జగదీశ్వర్, సుభాష్, నైతం రాజేశ్వర్, శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో సర్పంచ్ కొంకటి రాధిక గంగాధర్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం దోమల మందు పిచికారీ చేశారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వ ఉంచవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, వసంత్, సుభాష్, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, గోవర్ధన్, ఏఎన్‌ఎంలు చంద్రకళ, మనోజ్, పంచాయతీ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

బోథ్: మండల కేంద్రానికి చెందిన తులసీబాయికి గత కొన్నేళ్లుగా వేలిముద్రలు, ఐరిస్ రాకపోవడంతో రేషన్ సరుకులు అందుకోలేకపోతోంది. కాగా ప్రాజెక్ట్ స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో ఐదు నెలలకు సరిపడా 50 కేజీల బియ్యాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ షాకీర్, సొసైటీ అధ్యక్షులు జుబేర్, ఉపాధ్యక్షుడు స్వామి, పర్వేజ్, రాయల తిరుపతి, జోనేద్, సోలంకి సాయి కిరణ్ పాల్గొన్నారు.

భజన సామగ్రి విరాళం

బోథ్: సొనాల గ్రామంలోని భజన మండలికి రూ. 35 వేల విలువగల భజన సామగ్రినికి ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆదివారం మండప నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మండప నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

తాంసి: వారం రోజుల క్రితం మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను సాయివైకుంఠ ట్రస్టు చైర్మన్ రవికిరణ్ యాదవ్ పరామర్శించారు. అర్లి(టి) గ్రామానికి చెందిన వైభవ్, షేక్ సల్మాన్‌కు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సన్మానం

తాంసి: జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనా నిపాని పాఠశాల హెచ్‌ఎం భేదోడ్కర్ సంతోష్ కుమార్‌ను భీంపూర్ పీఆర్‌టీయూ మండలశాఖ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు రమేశ్, పీఆర్‌టీయూ జిల్లా నూతన అధ్యక్షుడి సత్యనారాయణ గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గంప ప్రభాకర్, రవీందర్ రెడ్డి, తిరుపతి, ఈశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడి లేకుండా జీవించాలి

ఆదిలాబాద్‌టౌన్: ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా జీవించాలని డాక్టర్ లింగారెడ్డి అన్నారు. బీపీ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆదివారం జిల్లా కేంద్రంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఒత్తిడి గురికావడంతో బ్లడ్ ప్రెషర్ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఏ ముజీబ్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడుకుంటాం



శ్మశానవాటిక చుట్టూ కంచె ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు

సిరికొండ: తనువు చాలిస్తే.. మనిషి చివరికి చేరేది శ్మశానికే. అలాంటి శ్మశాన వాటిక స్థలం వివాదంలో ఉండడంతో ఊరంతా కదిలింది. స్థలాన్ని కాపాడుకునేందుకు గ్రామస్తులు కలిసికట్టుగా కంచె ఏర్పాటు చేసి ఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గత ఆరు సంవత్సరాల నుంచి శ్మశాన వాటిక స్థలం పక్కన వ్యవసాయ చేనుకు సంబంధించిన వ్యక్తులు ఆ స్థలం మాది అని దహనం సంస్కారాలు చేయకుండా అడ్డుకుంటున్నారు. రెవెన్యూ రికార్డులో శ్మశాన వాటిక 79 సెంట్లు భూమితో పాటు 22 ఫీట్ల దారి ఉందని రెవెన్యూ అధికారులు చెప్పినా.. వినకుండా అడ్డుపడుతున్నారు. శనివారం గ్రామానికి చెందిన వ్యక్తి మరణించడంతో దహన సంస్కారాలు చేయనివ్వలేదు. దీంతో గ్రామస్తులంతా సమావేశమై శ్మశాన వాటిక చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. మళ్లీ దహన సంస్కారాలు అడ్డుకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

భీంపూర్‌లో భారీ వర్షం

- అంతర్గాం వంతెనపై నుంచి ప్రవహించిన వరదనీరు
- నిలిచిన రాకపోకలు



వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి), గుబిడి, అర్లి(టి), వడూర్, ధనోర, గోముత్రి గ్రామాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి అంతర్గాం లోలెవల్ వంతెనపై నుంచి వరదనీరు ప్రవహించింది. దీంతో గంటపాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా గోన గ్రామ సమీపంలో 33 కేవీ విద్యుత్ లైన్ స్తంభం వద్ద డిస్క్ సైతం ఫెయిల్ కావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

నిలిచిన విద్యుత్ సరఫరా



విద్యుత్ స్తంభంపై విరిగిపడిన చెట్టు కొమ్మ

తాంసి: భీంపూర్ మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆదివారం కురిసిన భారీ వర్షానికి 33 కేవీ విద్యుత్ తీగలపై చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో మండలంలోని అర్లి(టి) సబ్‌స్టేషన్ పరిధిలోని అర్లి, అంతరాం, గోముత్రి, అంతర్గాం, కరన్‌వాడీ, ఇందూర్‌పల్లి, కరంజి, గుబిడి, రాజుల్‌వాడీ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. విద్యుత్ శాఖ ఏఈ శ్రావణ్ సిబ్బందితో మరమ్మత్తులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించారు.

బీఆర్‌ఎస్‌ను చిత్తుగా ఓడించాలి



శ్రీనివాస రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

కైలాస్‌నగర్: ఇచ్చిన హామీలను విస్మరించి గత పదిహేనేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్నను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఇంద్రానగర్, కొలిపుర, బొక్కలగూడ, వరలక్ష్మినగర్ కాలనీల్లో తన కేఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుక్కర్లు పంపిణీ చేశారు. ఆయనకు కాలనీవాసులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శాలువలు కప్పి సన్మానించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొందిన జోగు రామన్న ప్రజా సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్‌కు తప్పని తిప్పలు

- మండల కేంద్రంలో లేని ఆధార్‌కేంద్రం
- అప్‌డేట్ కోసం ఆదిలాబాద్‌కు



ఈకేవైసీ నమోదు చేస్తున్న రేషన్ డీలర్

బేల: మండలంలోని రేషన్‌కార్డు లబ్ధిదారులు ఆధార్ అప్‌డేట్ కోసం అవస్థలు పడుతున్నారు. మండలానికి ప్రస్తుతం ఆధార్ కేంద్రం లేకపోవడంతో ఆదిలాబాద్‌కే వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయోమెట్రిక్, ఐరిష్ రాని వారికి ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని 37 గ్రామ పంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 26 రేషన్ షాపులు ఉండగా.. మొత్తం రేషన్ కార్డులు 11,760 ఉన్నాయి. ఇందులో అంత్యోదయ కార్డులు 726, తెల్ల రేషన్‌కార్డులు 11,034 ఉన్నాయి. మొత్తంగా 47వేల పైగా రేషన్ లబ్ధిదారులున్నారు.

సమయం వృథా..

మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం తప్పిదాలు, నిర్వహణ సరిగా లేకపోవడంతో గత రెండు నెలల క్రితం నుంచి అధికారులు పర్మిషన్ రద్దు చేశారు. ప్రస్తుతం ఆధార్ నమోదు కేంద్రం లేదు. దీంతో రేషన్‌కార్డు లబ్ధిదారుల ఆధార్ అప్‌డేట్ ప్రశ్నార్థకంగా మారింది. బయోమెట్రిక్, ఐరిష్ రాక ఇబ్బంది పడుతున్నారు. ఈకేవైసీని రేషన్‌కార్డు లబ్ధిదారుల్లో కుటుంబసభ్యులందరూ స్థానిక రేషన్‌షాపులో, ఇతరత్ర ఎక్కడైనా రేషన్‌షాపులో తప్పనిసరిగా చేసుకోవాలి. లేదంటే ఈకేవైసీ చేయరాదు. అయితే ఆధార్ అప్‌డేట్ కోసం ఆదిలాబాద్‌కు పరుగులు తీయాల్సి వస్తోంది. అక్కడ అధిక రద్దీ కారణంగా రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రయాణ చార్జీలు ఒక్కొక్కరికి రూ.150కుపై అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, ఆధార్ కేంద్రాన్ని మండలంలో ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి



రేషన్‌షాపులో ఈకేవైసీ కోసం పిల్లలు, వృద్ధుల బయోమెట్రిక్, ఐరిష్ రావడం లేదు. డీలర్లు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని చెబుతున్నారు. ఆధార్ అప్‌డేట్‌కు ఆదిలాబాద్ వెళ్లాల్సి వస్తోంది. మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి.

– చెన్న రమేశ్, సాంగిడి

బయోమెట్రిక్, ఐరిష్ వస్తేనే ఈకేవైసీ



రేషన్‌కార్డులోని ప్రతీ లబ్ధిదారుడు ఈకేవైసీ చేసుకోవాలి. బయోమెట్రిక్, ఐరిష్ వస్తేనే ఈకేవైసీ అవుతుంది. బయోమెట్రిక్ రాని వారు తప్పనిసరిగా అధార్ అప్‌డేట్ చేసుకోవాలి.

–పుసాం రాజేశ్, రేషన్ డీలర్, పాటన్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి కిరణ్

ఇచ్చోడ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శిబిరంలో పీహెచ్‌ఎన్ రాజుబాయి, హెల్త్ అసిస్టెంట్లు కైలాస్, ఉత్తమ్‌సింగ్, ఏఎన్‌ఎంలు సుధారణి, పద్మ పాల్గొన్నారు.